అర్హులైనవారు తక్కావీ మామూలు యల్ ఫారం రుణాలు మంజూరు చేయడానికి ఈ మొత్తాన్ని జిల్లాలోని ఎవరికి వారు అందరికీ సమానంగా పంచిపెట్టకుండా ఒక పరిధిలోపల ఉన్నవారికి ఇవ్వవలసిందని ఖమ్మంకలెక్టర్ జిల్లాలోని కరువు ప్రాంతాల ప్రజలకు పని ప్రణాళికలు, తక్కావీరుణాలకోసం ఆయా ప్రాంతాల తహసీల్దార్లు పంపిన జాబితాలు పరిశీలించిన అయన పై తులను సూచించారు.

బ్రిటన్ ఉపఎన్నికలో లేబర్ పార్టీ గెలుపు

లండన్, జనవరి 28 (రాయిటర్)

వాల్ సాల్ సౌత్ యోర్కషైర్ నియోజకవర్గం నుండి ఉపఎన్నికలో లేబర్ పార్టీ గెలుపొందినది. నేటితో పార్లమెంటులో లేబర్ పార్టీ మెజారిటీ మూడు నుండి నాలుగుకు పెరిగింది

కన్సర్వేటివ్ పార్టీ అభ్యర్థి డేవిడ్ ఎడ్వర్డ్ పోటీ చేసిన ఉదయం మరణించారు. ఫలితంగా మరో ఉపఎన్నిక ఏర్పడవలసి ఉన్నది.

జనవాణి

సంస్కృత పరీక్షల పరిగణ

కంపెనీ మీటింగ్ :

ది వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీ లిమిటెడ్

1966 జనవరి 28వ తేదీన జరిగిన కంపెనీ 35వ వార్షిక సర్వసభ్య సమావేశంలో చైర్మన్ శ్రీ ఎన్. వి. సేన్ ప్రసంగం.

ఈ రోజున వార్షిక సమావేశంలో మీకు స్వాగతం చెప్పగల అవకాశం లభించినందుకు ఎంతో ఆనందిస్తున్నాను.

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఆకస్మికంగా మృతిచెందడం భారత దేశంలోని మనకేకాక ప్రపంచ శాంతి సాధనకు కృషిచేసే ఇతర శక్తులన్నిటికి కూడా తీరని నష్టం. యావద్భారత జాతి అత్యవసర పరిస్థితిని ఎదుర్కొంటున్న వేళ తరుణంలో ఈ దుర్ఘటన సంభవించడం మరింత నష్టదాయకం. ఆయనకూ మన దేశంకోసమూ. ఆదర్శాలు విశ్వాసాలకోసమూ ప్రాణాలర్పించిన వారికి శ్రద్ధాంజలి ఘటించే నిమిత్తం రెండు నిముషాలపాటు మౌనంగా నిలబడాలని కోరుతున్నాను.

డైరెక్టర్ల నివేదిక, తనిఖీ చేయబడిన లెక్కలూ ఈ వరకే మీవద్ద ఉన్నాయి. కాబట్టి మీరు ఆమోదిస్తే వాటి పఠనం పూర్తి అయినట్లుగా భావిద్దాము. ఆడిటర్ల నివేదిక చదవలసినదిగా కార్యదర్శిని కోరుతున్నాను.

శ్రీయుతులు ఎఫ్. ఎ. కొటెట్ ఎన్. డి. గుప్తా తప్పకయులూ 1965 మార్చి ఆఖరుతాటికి బోర్డునుండి రిటైర్ అయినారు. అనుభవపూర్వకమైన వారి ప్రజ్ఞను కంపెనీ కోల్పోతున్నది. అమూల్యమైన సేవచేసిన ఆ ఉభయులకూ నాతోపాటు మీరుకూడా ఈసమయంలో కృతజ్ఞతలు తెలపగలరనీ, భవిష్యత్తులో మరింత అదృష్టవంతులు కాగలరని వారికి శుభాకాంక్షలు తెలపగలరనీ విశ్వసిస్తున్నాను.

శ్రీయుతులు పి. ఎ. జోష్, డి. కె. ధర్మూరా, సుల్తాన్ అబ్దుల్ వహీద్ ఖుర్షీదూ 1966 ఫిబ్రవరిలో బోర్డులో చేరారు. కంపెనీ అభివృద్ధికి వారు అప్పటికే గణనీయమైన సేవచేస్తున్నారు.

గత సంవత్సర ప్రసంగంలో భవిష్యత్తు పట్ల నేను వ్యక్తంచేసిన ఆశాజనకమైన అభిప్రాయం సరియైనదనీ ఆ తరువాతి సంఘటనలు రుజువుచేసాయి. పరుకు మొత్తాన్ని బట్టి చూసినప్పటికీ, విలువను బట్టి చూసినప్పటికీ కూడా ఉత్పత్తి, అమ్మకాలూ రెండూ రికార్డుస్థాయి చేరుకున్నాయి. పన్నులకు ముందూ, తరువాత కూడా లాభాలు బాగానే ఉన్నాయి. అయితే మన కార్యకలాపాలకు అనుగుణంగా మనం ఆశించేట్టు భవిష్యత్తులో లాభాలు పెరగకపోవచ్చు. ఈ అంశాన్ని ఇంకా వివరిస్తాను.

మనిషాలమైన మన దేశంలో కానాటికీ అధికమవుతున్న లక్షలాది ప్రజల అవసరాలకు సరిపోయే రీతిలో "చార్మినార్" లభించని పట్టణంకానీ, పెద్ద గ్రామంకానీ ఏదీ లేదు. మన కంపెనీ అభివృద్ధికి ముఖ్యకారకులైన అమ్మకాల కార్యక్రమ నిర్వహణా సిబ్బంది. డిస్ట్రిబ్యూటర్ల కృషిఫలితంగానే ఈ స్థితికి చేరడం జరిగింది.

వాడక వస్తువుల అమ్మకంలో ముఖ్యంగా త్వరగాపాడయిపోయేవి. ఎంతో మందికి అవసరమయేవీ అయిన సిగరెట్లవంటి వాటి అమ్మకం కార్యక్రమములో సక్రమంగానూ, సమర్థవంతంగానూ పనిచేయి జరగడం ప్రధానం. మన ఉత్పత్తులకు ఇంకా విస్తృతంగా గిరాకీ లభించడంతో డిస్ట్రిబ్యూటరీ సర్వీసెస్ క్రింద, రవాణాక్రింద ఖర్చు పెరుగుతుంది.

కాబట్టి అభివృద్ధిదాయకమైన రీతిలో పోటీని మాత్రంచేయడం అవసరమవుతుంది. సక్రమమైన పోటీవల్ల వాణ్యతలో ఉన్నత ప్రమాణాల సాధనకూ, మరింత సమర్థవంతంగా పనిచేసే నిర్వహణకూ ప్రోత్సాహం లభించడంద్వారా ఉన్నత స్థాయిలో వాడిజ్య నిర్వహణకు అవకాశం లభిస్తుందని గట్టిగా విశ్వసిస్తున్నాను. అయితే ఇదే సమయంలో మార్కెట్‌లో మన ప్రస్తుత అమ్మకాలను నిలబెట్టుకొంటూ పోటీలో మరింత అభివృద్ధి సాధించడం వ్యయంతోకూడిన పని. ఆ వ్యయభారాన్ని మనం తట్టుకొనక తప్పదు. వివిధ ప్రచారసాధనాల ద్వారా మీ కంపెనీకి, దాని ప్రధానోత్పత్తి "చార్మినార్"నూ గురించి చేసిన ప్రకటనలను మేలో చాలా చూసిఉంటారని విశ్వసిస్తున్నాను. వ్యయం సరియైన దేనని ఫలితాలు నిరూపించాయి. "ఇండియాలోకల్లా గొప్ప సిగరెట్ చార్మినార్" అనే మాట నేను నిస్సందేహం.

ముడిపదార్థాల ధరలు జీవనవ్యయం ద్వారా ఉత్పత్తి వ్యయం, పన్నుల పెరుగుదల అనేవి అధికార్థిక్తి అయి గుణంగా అధికంగా కనుకూలపడడం పై తీవ్రమైన ప్రభావాన్ని చేస్తాయి.

ఆర్థిక పురోగతి, అభివృద్ధిసాధన ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంచడానికి ఇండియా కృషిచేస్తున్నది దీనివల్ల కొంతమేరకు ద్రవ్యోల్బణ పరిస్థితి తప్పకపోవచ్చు. ఈ విషయాన్ని అంగీకరించవలసి ఉంటుంది అయితే సహేతుకమైన పరిమితులలోపే ఆపరిస్థితి ఉంటుందని ఆశించవచ్చు. ఈ విషయంలో ఇటీవల కొన్ని ధోరణులు ప్రమాదకరితమైన పరిస్థితిని సూచించాయి. అయితే దానిని ప్రభుత్వం కృతనిశ్చయముతో ఎదుర్కొంటుందని నిస్సందేహం. ఈ కృషిలో వీలయినంతమేరకు

గ్రామాలలో ఆహారకొరతను నివారించడానికి చర్యలు: మంత్రి సుబ్బారెడ్డి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
విజయవాడ, జనవరి 28

మన రాష్ట్రంలో ఈ వేసవి పంటలు బాగా దెబ్బతిన్నాయని, గ్రామాల పరిస్థితి నేడు పట్టణాలపరిస్థితి కంటె అధ్వాన్నంగా వుందని, కాము పల్లెగ్రామములోని కర్షకునకు ఆహారం అందించే ఏర్పాటుకు కృషిచేస్తున్నామని, రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో గాంధిమునిసిపల్ హైస్కూలు ఆవరణలో ఏర్పాటైన బహిరంగసభలో రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఉద్ఘాటించారు. సభకు సిటి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఆర్. యస్. రాజు అధ్యక్షతవహించారు.

చాలా కాలంగా ఎడమొఖం పెడమొఖంగా వుంటున్న శాసన సభ్యులు, డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు, జి. యస్. రాజు, చైర్మన్ యస్. యం. ఎ. ఖుద్దూస్ ప్రభృతులు ఈ సమావేశంలో ఒకే వేదికపై ప్రసంగించడం ఈ సభ విశేషం.

శ్రీ టి. వి. యస్. చలపతిరావు, శ్రీ యస్. యం. ఎ. ఖుద్దూస్, శ్రీ కిరివుడవు కోటేశ్వరరావు, శ్రీ దమ్మాల పాటి రామారావు, శ్రీ కోట శంకర శర్మప్రభృతులు కూడా సభలో ప్రసంగించారు.

శ్రీ దుర్గా ప్రసాద్ ప్రార్థన చేశారు. శ్రీ సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ, విజయవాడలో స్థానిక నాయకులమధ్య నేడు కనపడిన ఐకమత్యం ఏ విధంగా కొనసాగుతుందో వేచి చూడాలన్నారు.

మన రాష్ట్రంలో ఆహార కొరత ఉన్నప్పటికి. కేరళవంటి రాష్ట్రాలలో ఆహార కొరత మరీఎక్కువగా వున్నదని, అందుచే 65 వేల టన్నుల బియ్యాన్ని పంపడానికి తాము అంగీకరించామని, దానికి ప్రత్యామ్నాయంగా జొన్నలు, గోధుమలు యివ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని, అప్పుడే 16 వేల టన్నుల జొన్నలు మనకు చేరాయని ఆయన తెలియ చేసారు.

పంటలు దెబ్బతిన్న ప్రాంతాల కర్షకులు ఆహారం కూడా కొనుక్కోలేని స్థితిలో వున్నారని. వారి కొనుగోలు శక్తి పెరుగుదలకు కరువు ప్రాంతాలలో అభివృద్ధి పనుల నిమిత్తం 20 లక్షలు కేటాయించామని ఆయన అన్నారు.

ప్రజలు అవినీతిని నిర్మూలించడానికి రిపబ్లిక్ దినోత్సవంనాడు దీక్ష గైకొనాలని. ప్రజలకు వ్యతిరేకంగా, ప్రభుత్వం తన విధానాలను ఎప్పుడూ అమలుజరుపదని ఆయన వివరించారు.

శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు వందన సమర్పణ చేశారు.

ఉత్తరప్రదేశ్ నుండి కేరళకు ఐదు వేల టన్నుల బియ్యం

లక్నో, జనవరి 28 (పి. టి. ఐ)

కేరళ రాష్ట్రానికి త్వరలోనే ఐదు వేల టన్నుల బియ్యాన్ని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సరఫరా చేస్తుంది.

నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీతో టెలిఫోను లో మాట్లాడినప్పుడు ఈ నిర్ణయం జరిగింది.

బియ్యం రవాణా చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు తెలియవచ్చింది.

కాల సాధనావకాశాలపై మాత్రం నాకుబాగా విశ్వాసం ఉన్నది దేశం పురోగమిస్తుందని దానితోపాటు దేశ సంక్షేమానికి కృషిచేసే పరిశ్రమకూడా ప్రగతిపథంలో పయనిస్తుందనే విశ్వాసంతో నేనుకూడా పనిచేస్తాను. కాబట్టి పైవిధంగా విశ్వసిస్తున్నాను.

ముఖ్యావసరమైన వాటిధరల సెలకొనడం. ధరలు విపరీతంగా పెరుగుతూనే ఉన్నదృష్ట్యా ముందు జాగ్రత్త కోసం హెచ్చరిక చేసినప్పటికీ, ఈఇబ్బందులన్నీ తాత్కాలికమైనవేనని చివరకు మనం వాటిని అధిగమించగలమనే ఆశిస్తున్నాను.

పరిశీలనలో ఉన్న సంతృప్తికరమైన పథకాలను చేపట్టమని చేసిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సమీక్షించాలి తప్ప అధికమైన ఆశాభావానికి కానీ అలసత్వానికి కానీ లోనుకారాదు.

నేడు ఉన్న అధికధరలలో వ్యాపారానికి, అభివృద్ధి కార్యక్రమాలకూ ఆర్థిక సంపత్తి సమకూర్చుకోగలగడానికి వీలుగా 15 లక్షల రూపాయలను ఫిక్సెడ్ అసెట్స్‌నూ, స్టాక్ రిప్లేస్‌మెంట్ రిజర్వ్‌ను బదలీచేయడం వాంఛనీయమని మీ కంపెనీ డైరెక్టరులు ఎందుకు భావించారో ప్రవ్యోల్బణ పరిస్థితిని కొంత పరిశీలించినమీదట మీరే అర్థం చేసుకోగలరు.

మన ఉత్పత్తి లాభాలు కూడా సంతృప్తికరంగా పెరిగిన దృష్ట్యా, ఆర్థిక సంవత్సర డివిడెండ్‌ను 3 రూపాయల 25 పైసలనుంచి రీతిలో ఫైనల్ డివిడెండ్‌ను 17-1/2 శాతం చేయవలసినదిగా సిఫారుసు చేయాలని మీ డైరెక్టర్లు నిర్ణయించారు.

వాణిజ్యభూమి

హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజి

హైదరాబాద్, జనవరి 28

అవకతవకలు ఎవరూ పేర్కొనకపోవడంతో నేడు మందకొడి ధోరణిలో ముగిసింది

ముగింపుధరలు (జనవరి 28)

ఆర్థికరి బాటాలు జాబితా:-

చెక్ స్టయిల్స్:-ఆజమ్‌జాహి 44-00 డి.వి ఆర్ 72-50 ఎమ్.ఎస్.కె 1-87 సిరీ సిల్క్ 4-87 ఉస్మాన్ పాహి 44-00 సూర్యలక్ష్మి 10-00 ఎమ్మిగ్ నూర్ స్పిన్నింగ్ 100-00 పెన్‌గన్ చెక్ స్టయిల్స్ 100-00 తెలంగాణా స్పిన్నింగ్ 10-00. విజయ స్పిన్నింగ్ 5-00 ఆంధ్రాబాటన్ 50-00

పేపర్స్:- నర్మదా 11-00.

సుగర్స్:- ది నిజామ్‌సుగర్ 68-40

కెమికల్స్:- కెమికల్ అండ్ ఫార్మ్యూటికల్ 15-00 కెమికల్ అండ్ ఫెర్ట్ లైజర్స్ 7-50 లయోకెమికల్ అండ్ సింథెటిక్స్ 4-40 కోరమాండల్ ఫెర్ట్ లైజర్స్ 10-12. హిందుస్తాన్ పోలిమర్స్ 100-00 హిందుస్తాన్ పోలిమర్స్ కొంతభాగం చెల్లించినది 50-00.

మిశ్రమజాబితా: సింగరేణి కాలరీస్ 8-40 వజీర్ సుల్తాన్ 82-25 తుంగభద్ర ఇండస్ట్రీస్ 10-00 కోలర్ ఫ్లోర్ ఫ్లోర్ 5-75 ఆస్బెస్టాస్ సిమెంట్ 87-00. వన్యమ్ సిమెంట్ 100-00 ఇండియన్ డెటొనేటర్స్ 100-00, ఇండియన్ డెటొనేటర్స్ కొంతభాగం చెల్లించినది 50-00. ఆటోఫిన్ లిమిటెడ్ 45-00.

ఇంజనీరింగ్స్:- అల్విన్ మెటల్స్ 10-25 హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ 20-00. హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ కొంతభాగం చెల్లించినది, 7-50. మోపెడ్స్ ఇండియా 10-00 ఆంధ్రాఫౌండ్రి 10-00.

గవర్నమెంట్ సెక్యూరిటీలు:-

ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4శాతం (1976)88-00. 4 1/2 శాతం (1974) 88-00. 4 1/4 శాతం (1970)88-00 (1972) 88-00. 4 శాతం (1967) 94-00, (1968) 94-00 (1969) 92-00. (1971) 86-00, 5 1/2శాతం (1977) 98-00. హైదరాబాద్ స్టేట్ రుణాలు 4శాతం.

విద్యుచ్ఛక్తి బాండ్లు:-

ఆంధ్రప్రదేశ్ 4 1/4 శాతం (1970) 92-00, 4 3/4శాతం (1975) 94-00. రిశాతం (1976) 93-00.

డిబెంచర్లు:-తుంగభద్రా ఇండస్ట్రీస్ 7 శాతం (1974) 900-00.

ప్రిఫరెన్సుషాటాల జాబితా:-నిజామ్ సుగర్ 5శాతం 18-75. నిజామ్‌సుగర్ 4శాతం 15-00. సిరూర్ పేపర్ 6శాతం 82-76. సిర్ సిల్క్ 6శాతం 125-00, వజీరుసుల్తాన్ 7శాతం 87-50, వన్యం సిమెంట్ 9.8శాతం 100-00, ఎమ్మిగనూరు స్పిన్నింగ్ 9.8శాతం 100-00, మార్యటక్స్ కాటన్ 9.5శాతం 10-00 పెన్‌గన్ చెక్ స్టయిల్ 9.5 శాతం 100-00. ఆంధ్రఫౌండ్రి 9.5 శాతం 100-00, తెలంగాణా స్పిన్నింగ్ 9.8 శాతం 10-00, విజయ స్పిన్నింగ్ 9.5 శాతం 50-00. ఆంధ్రబాటన్ మిల్స్ 9.5 శాతం 50-00.

రైల్వేలు:- ఎస్.ఎస్. రైల్వే 5శాతం 210-00, 6శాతం 220-00.

నగరమార్కెట్

కె.జయప్రకాశ్ రామ్‌అండ్ కంపెనీ

ఫోన్: 41255

100కిలో గ్రాముల తూకం

శుక్రవారం, 28-1-1966

పసుపు	90-00	130-00
కందులు	78-00	86-00
ఎర్రకందులు	75-00	78-00
పెసలు	90-00	98-00
మినుములు	78-00	88-00
శనగలు	116-00	119-00
ఉలవలు	62-00	65-00
బెల్లం	38-00	50-00
మిర్చి	140-00	285-00
చింతపండు	110-00	160-00
ఉల్లిగడ్డ	19-00	25-00
గోధుమలు	180-00	185-00
ఎర్రగోధుమలు	120-00	125-00
మక్క గోధుమలు	120-00	180-00
కుసుమలు	90-00	95-00
నువ్వులు	160-00	190-00
యిలాతిపలకుండు	184-00	186-00
నెల బస్తా	180-00	182-00
ఆముదాలు	105-00	110-00
ప్రత్తిగింజలు	63-00	67-00
పేర్లకందిపప్పు	109-00	111-00
చిన్నకందిపప్పు	99-00	101-00
మినప పప్పు	102-00	104-00

దేశంలో టెలివిజన్ల ఉత్పత్తికి బుష్ సంస్థ పథకం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జనవరి 28

దేశంలో టెలివిజన్ సెట్ల నిర్మాణానికి ఒక పథకాన్ని కేంద్ర ప్రభుత్వానికి సమర్పించి వారి నిర్ణయానికై ఎదురు చూస్తున్నట్లు వ్యాంక్ బుష్ మర్ఫీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సి. మూర్ రేడిక్కడ తెలిపారు.

ఇందుకు సంబంధించి ఏర్పాటు చేసే కంపెనీ మూలధనంలో నూటికి 51 వంతులు దేశీయులకై ఉంటుందని ఆయన చెప్పారు.

వ్యాంక్ బుష్ మర్ఫీ లిమిటెడ్ పనకారంతో దేశంలో బుష్ రేడియో తయారునకై అమ్ముతున్న బొంబాయికి చెందిన ముల్ చందానీ ఎలెక్ట్రికల్స్ అండ్ రేడియోస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఆర్. ఎల్. ముల్ చందానీ ప్రస్తుతం బుష్ రేడియోలో నూటికి 95 వంతులు విడిభాగాలు దేశంలోనే తయారవుతున్నాయని. ఇంతవిస్తృతిలో దేశంలో తయారైన విడిభాగాలుకల రేడియో మరొకటిలేదని అన్నారు.

మన దేశంలో తయారైన రేడియోలకు విదేశాలలో మంచి గిరాకీ సంపాదించిన తొలిసంస్థ బుష్ రేడియో సంస్థ పశ్చిమఆసియా. ఆఫ్రికా దేశాలలో బుష్ రేడియోకు మంచి గిరాకీ ఉన్నది

వాలుగు జనరల్ మోడళ్ళు వాలుగు ట్రాన్సిస్టర్ మోడళ్లు ఇప్పుడు వీరు తయారు చేస్తున్నారు. వీరి ప్రస్తుత ఉత్పాదకశక్తి 70 వేల రేడియోలు ఈ సంవత్సరాంతానికి ఈ ఉత్పాదకశక్తి మరో 25 వేల మేరకు పెరుగుతుందని ఆయన తెలిపారు. వీరి ఉత్పాదక శక్తి యేటా 50 శాతం చొప్పున పెరుగుతున్నదని చెప్పారు.

125 రూపాయలు మాత్రమే ఖరీదు గల జనతా ట్రాన్సిస్టర్ సెట్టును తాము తయారుచేస్తున్నట్లుకూడా ఆయన చెప్పారు

రక్షణకు అవసరమయేకొన్ని విడిభాగాల ఉత్పత్తికికూడా తమ సంస్థ అంగీకరించిందని ఆయన చెప్పారు.

సి. సి మూర్ 1898లో జన్మించారు. మొదటి ప్రపంచయుద్ధంలో వీరోచిత పాత్రకు మిలిటరీ క్రాస్ అవార్డు పొంది యుద్ధానంతరం బ్రిటిష్ వెస్ట్ ఆఫ్రికా కాండాలలో చేరారు. 1932 లో ఆయన బుష్ రేడియో లిమిటెడ్‌లో చేరారు. 12 సంవత్సరాలలో ఆయన రాని డైరెక్టర్ అయ్యారు. బుష్ వ్యాంక్ మర్ఫీ లిమిటెడ్ ఏర్పడినతర్వాత 1952 లో మూర్ దాని అసిస్టెంట్ మేనేజింగ్ డైరెక్టర్ అయి 1965 లో మేనేజింగ్ డైరెక్టర్ అయ్యారు. దేశంలో బుష్ మర్ఫీ రేడియోలునిర్మించేముల్ చందానీ ఎలెక్ట్రికల్ అండ్ రేడియోఇండస్ట్రీస్‌లో మర్ఫీ ఇండియా లిమిటెడ్‌లో ఆయన ఒక డైరెక్టర్

శ్రీ ముల్ చందానీ దేశంలో రేడియో పరిశ్రమకుతల భవిష్యత్తును ముందే ఊహించి ఇంగ్లాండ్‌కు చెందిన బుష్ రేడియో లిమిటెడ్ సహకారంతో ఢిల్లీ సమీపంలోని ఫరీదాబాద్‌లో రేడియో ఫ్యాక్టరీ ఏర్పాటుచేశారు. 1957 లో దాన్ని బొంబాయిలోని అంధేరికి మార్చారు. అక్కడ ఈ సంస్థ దినదినాభివృద్ధిచెంది ఇప్పుడు 70 వేల సెట్లను ఉత్పత్తిచేస్తున్నది.

సినిమా ప్రొజెక్టర్లను విడుదల చేయాలని పాక్ నిర్ణయం

రావల్పిండి, జనవరి 28 (రాయిటర్)

ఇటీవల పోరాట కాలంలో స్వాధీనం చేసుకున్న సినిమా ప్రొజెక్టర్లను, లేబొరేటరీ పరికరాలను వెంటనే భారత దేశానికి అప్పగించాలని పాకిస్తాన్ ప్రభుత్వం నిర్ణయించినది.

బ్రిటిష్ నేషనల్ బోర్డు నుండి యీపరికరాలు భారతదేశం వస్తుండగా పాకిస్తాన్ వాటిని అక్రమంగా స్వాధీనం చేసుకున్నది.

సరుకుల రవాణా కూడా ప్రారంభించడానికి ఆర్.టి.సి. ప్రయత్నాలు

చైర్మ వి. బి. రాజు ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జనవరి 28

ప్రయోగాత్మకంగా సరకులరవాణా నడ్పేటను ప్రారంభించాలనిరాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ ఆలోచిస్తోందని కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ వి. బి. రాజు చెప్పారు.

అక్కరకురాని ప్యాసెంజర్ బస్సులను గూడ్సు రవాణాలాగా మార్చి వేయాలని కార్పొరేషన్ తలపోస్తున్నదని ఆయనపత్రికా విలేకరులకుచెప్పారు

ప్రజలకు మరింత సమర్థవంతగా సేవచేసే అవకాశం కార్పొరేషన్‌కు లభించేందుకు వీలుగా కార్పొరేషన్ నిర్వహణకు సంబంధించి చట్టాన్ని సవరించాలని శ్రీ వి. బి. రాజు కోరారు.

కార్పొరేషన్ సంపూర్ణ స్వాతంత్ర్యం గల సంస్థఅని ప్రజలుభావిస్తున్నారు. కాని అది నిజంకాదు. కార్పొరేషన్‌కు కావలసిన పెట్టుబడిధనం కోసం, బస్సర్వీసుల విస్తరణకోసం అధికారుల నియామకం కోసం చివరికి బడ్జెట్ ఆమోదం కోసం అన్నింటికీప్రభుత్వంమీదఆధారపడవలసిఉంది

రాష్ట్రంలోని రోడ్డురవాణాయావత్తు కార్పొరేషన్‌కు త్వరలోనే అప్పగించడం జరుగుతుంది ఉద్దేశ్యాన్ని కార్పొరేషన్ కూడా విస్తృతభావాలు గల రైతుల రోడ్డురవాణా అభివృద్ధికి కార్యక్రమాలు కొన్నిటిని కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ప్రత్యేకవర్గంవారికి అప్పగిస్తే సమర్థవంతంగా జరుగుతుంది.

గత సంవత్సరంలో కార్పొరేషన్ సాధించిన ప్రగతిని సమీక్షిస్తూ, నగరంలోని రూట్లలో బస్సులనడిపే సామర్థ్యం పెంపొందడానికి కార్పొరేషన్ త్రిమాత్రపథకం అమలుపరచిందని శ్రీ రాజు చెప్పారు. ఈ పథకం ప్రకారం రోజుకొక కొత్తబస్సు ప్రవేశపెట్టడం రోజుకొక ముగ్గురు కొత్తఉద్యోగులను నియమించడం రోజుకు మూడు లక్షల పైగా సంపాదించడం జరిగిందని ఆయన వివరించారు.

చాలా పాతవై పనికిరాకుండాపోయిన 817 బస్సులను తీసివేసి కొత్త బస్సులను ప్రవేశపెట్టడం జరిగింది. ఇప్పుడు మొత్తంమీద 8-75 సంవత్సరాల కంటె ఎక్కువకాలంనుంచి పనిచేస్తున్న బస్సులు కార్పొరేషన్‌లో లేవు. దీనివల్ల మధ్యలో బస్సులు ఆగిపోవడం, ప్రమాదాలు జరగడంవల్ల ప్రయాణీకులు ఇబ్బంది కలగడంతొలగిపోయింది రోడ్డుమీద నడిచే వారందరికీ బాధకలిగించే పొగగ్రక్కే వాహనాలను కూడా తొలగించడం జరిగింది.

ఈ కార్యక్రమం ముందు కూడా దశలవారీగా అమలుపరచడం జరుగుతుంది ఇప్పుడు రెండవ దశగా తెలంగాణా ప్రాంతంలో ఈ కార్యక్రమం ప్రారంభిస్తారు ఆరు సంవత్సరాలకంటె ఎక్కువకాలం నుంచి ఉపయోగిస్తున్న బస్సులను. నాలుగు లక్షల కిలోమీటర్లు ప్రయాణం చేసిన బస్సులను పూర్తిగా తీసివేయడం జరుగుతుంది.

నగరంలో అదనంగా బస్సులను ప్రవేశపెట్టే ఆలోచన ప్రస్తుతానికి లేదు. రోడ్లువిశాలంగా లేనందువల్ల మా అదనపు బస్సులవల్ల ట్రాఫిక్‌ను అరికట్టాలి. కలగడం జరుగుతుంది కనుక మా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది

నగరంలో రోడ్డు వైశాల్యం పెంచువ చేయడానికి కార్డ్ నువిలేని స్థలాలను ఎక్కువచేయడానికి. నగర విస్తరణను క్రమబద్ధం చేయడానికి ఆర్. టి. సి. మునిసిపల్ కార్పొరేషన్. హౌసింగ్ బోర్డు ప్రతినిధులతోనగరాభివృద్ధిసంస్థను వెలకొల్పాలని కార్పొరేషన్ నూచించింది. ఈ సూచనకు మాత్రప్రాయంగా ప్రభుత్వ ఆమోదించింది అని శ్రీ రాజు చెప్పారు.

ప్రజలకు మరింత సంతృప్తికరంగా బస్సు సర్వీసుల నిర్వహణకై తీసుకోవలసిన మాతర చర్యలు గురించి మూడు మాసాలలోగా నివేదిక సమర్పించేందుకు మాజీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శ్రీ డి. బసవరాజు మరొక ఇద్దరితో ఒక నిపుణులసంఘం వెలకొల్పడం జరిగింది.

కార్పొరేషన్ ఆదాయాన్ని పెంపొందించడానికి, నగర రవాణా అవసరాలను ప్రణాళికాబద్ధంగా తీర్చడానికి కార్పొరేషన్ నగర డివిజన్‌ను చుట్టుపట 30-40 మైళ్ళ వరకూ విస్తరింపజేసి ఈ ప్రాంతాలలోని గ్రామాలకు కొత్తగా రూపొందుతున్న పారిశ్రామిక నగరాలకు రవాణా సౌకర్యాలు ఉదయం 11. సాయంకాలం 4 గంటలమధ్య నడపడం జరుగుతోంది. ఈ సమయంలో నగరంలో చాలా వాహనాలు పనిలేకుండా పడిఉంటాయి. నగరంలో పనులపై పరిసర గ్రామాల నుండి వచ్చే ప్రజలు తిరిగి గ్రామాలు చేరుకోవడం కోసం రాత్రి 8, 9 గంటల వరకు కూడా నడుపుతున్నాము. ఈ గ్రామాల ప్రజలు తెల్లవారు జాము నే నగరం చేరుకోవడానికి వీలుగా 30, 40 మైళ్ళ దూరాన ఉన్న గ్రామాలనుండి నగరానికి బస్సులు నడుపుతున్నాము.

ప్రయాణీకుల ఫిర్యాదులను పరిశీలించడానికి, అవసర సమయాలలో వారికి సహాయం చేయడానికి "ఎ. ఐ. ఇ. సి." (సహాయం, సమాచారం, విచారణ, ఫిర్యాదులు) సర్వీసు కూడా ప్రారంభించాలని శ్రీ రాజు చెప్పారు.

ఇకముందు మెకానిజం తెలిసిన డ్రైవర్ నడిపే బస్సులను సుదూరంగా ఉన్న రూట్లపై ప్రవేశ పెట్టడానికి కార్పొరేషన్ ప్రయత్నిస్తుందని శ్రీ రాజు చెప్పారు

జాతీయ టూరిస్టు సంస్థలు ప్రభుత్వ టూరిస్టు శాఖ సహాయంతో యాత్రా స్థలాలకు సంబంధించిన సమాచారం అందిస్తూ భోజన సదుపాయాలు గల టూరిస్టు సర్వీసులు కూడా ప్రారంభించాలని కార్పొరేషన్ ఈ పోస్తున్నది. అరు ఎంఐసిడర్ శాఖతో ఈ సర్వీసు ప్రారంభించడం జరుగుతుంది మూడు ఎయిర్ కండిషన్డ్ వాహనాల దిగుమతికోసం లైసెన్సులకై దరఖాస్తుచేయడం జరిగింది యాత్రికులకు విశ్రాంతి గృహాలు ఏర్పాటుచేసే ప్రతిపాదన కూడా ఉంది

ఇతర రాష్ట్రాలలోని ప్రభుత్వ రవాణా సంస్థల సహకారంతో విడిభాగాల ఉత్పత్తి పరిశ్రమను వెలకొల్పాలని కూడా కార్పొరేషన్ తలపోస్తున్నది వివిధరకాల వాహనాల ఉపయోగం తగ్గించి వీలైనంత మేరకు కొద్దిరకాల వాహనాలనే ఉపయోగించి. విడిభాగాలు క్రమబద్ధంగా సరఫరా అయ్యేట్టు ఏర్పాటు కూడా చేస్తోంది.

ఆర్. టి. సి. ప్రస్తుతం 2075 బస్సులను నిర్వహిస్తూన్నదని వర్తమాన సంవత్సరంలో 8 వ దల బస్సులను అదనంగా సమకూర్చుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు.

సవరణ

21-12-65వ తేదీ ఆంధ్రభూమిలో 5వ పేజీ 8వ కాలంలో ప్రచురించిన ప్రకటనలోని "చక్రంపేట ఖాదీ మరియు గ్రామోద్యోగుల యిండస్ట్రీస్ అసోసియేషను కుటీరులుగా" చక్రంపేట ఖాదీ మరియు గ్రామపరిశ్రమల అసోసియేషను"గా చదువుకొనవలసినది.

(ఆర్ -8599)

సవరణ

28-1-1966 తేదీ "ఆంధ్రభూమి"లో 5వ పేజీ 8వ కాలంలో ప్రచురించబడిన కైకలూరు ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ వారి ప్రకటనలో ఛీఫ్ ప్రొమోటర్ పేరును "వెంటు సత్యనారాయణ"కు బదులు "వెంటు సత్యనారాయణ" అని చదువుకొన ప్రార్థన.

సవరణ

28-9-65 తేదీ ఆంధ్రభూమిలో 5వ పేజీ 8వ కాలములో ప్రచురించబడిన గ్రంథే సత్యనారాయణ పోటీలలో 2వ పేరా ఆఖరి వాక్యం "లిమిటెడ్ లైబిలిటీ మార్చుకొనుట"కు బదులు "లిమిటెడ్ లైబిలిటి కలిగియుండుట" అని, (2) మొదటి పేరా 2వ లైను "చేయునది ఏమనగా. కంపెనియాక్టు"కు బదులు "చేయునది ఏమనగా 1956 కంపెనియాక్టు";"1962 నాన్ ట్రేడింగ్ కంపెనీలయాక్టు" అని సవరించుకొని చదువుకొన ప్రార్థన.

గ్రంథే సత్యనారాయణ
మార్కాపురం

(ఆర్ -8598)

చంద్రికా సబ్బు

(ఆయుర్వేదిక్ టాయిలెట్)

ఇతర టాయిలెట్ సబ్బులకన్న చంద్రికా సబ్బును కోరుటలోగల కొన్ని కారణాలు

(1) చంద్రికాసబ్బు అపురూపమైన వనమూలికలచేతను, స్వచ్ఛమైన వనస్పతి మూలకచేతను అన్యమలిన మూలె గంధపునూనె. పరిమళనూనె. వగైరాలతో తయారు చేయబడినది.

(2) ఇది ఒక శ్రేష్టమైన సబ్బు మాత్రమేకాక, దీని నిరంతర వాడుకవలన, దురద, చెమటగుల్లలు. మొదలగు చర్మ వ్యాధులను రానివ్వకుండా చేయును.

(3) చర్మ వ్యాధులను మాన్పుటలో అమోఘమైనది.

(4) ఎక్కువ నురుగు నిచ్చును.

(5) సున్నితమైన మరియు పరిశుభ్రమైన జాతన కాలాకాలము నుంచును.

(6) మీ యొక్క చర్మమును ఆరోగ్యముగా వుంచి మీ యొక్క సౌందర్యమును వృద్ధ

ఆకాశవాణి

ఆదివారం 30-1-1966

హైదరాబాద్-ఎ

405.4 మీ 740 కిలోహెర్జ్

ఉ 6-30 వందేమాతరం కార్యక్రమ వివరణ 6-40 అన్నమయ్య కీర్తనలు విజయవాడ నుండి రిలే 6-45 భక్తరంజని (విజయవాడ నుండి రిలే) 7-45 సుప్రభాత సంగీత 8-00 అంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 లోమ్మురిలు 8-15 (ప్రసారమాపి.

మ 12-30 నల్లపల్లి కృష్ణమూర్తి 1-00 రంగనల్లి (హైదరాబాద్ నుండి రిలే) 1-30 అంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సా 3-00 (హైదరాబాద్ వలె) 4-00 ప్రసార సమాప్తి.

సా 6-30 స్థానిక ప్రకటనలు 6-35 బాపూజీ కర్యోదయ లక్ష్యాలు వినవచ్చు

6-00 అంగ్లములో వార్తలు 6-05 వాద్యబృందం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రస్తుతాంశం (హైదరాబాద్ నుండి రిలే) 6-30 వ్యావసాయిక పిపయాలు (హైదరాబాద్ నుండి రిలే) 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష (హైదరాబాద్ నుండి రిలే) 7-25 ముఖ్య ప్రకటనలు 7-30 ఇరవయివోదిని 7-45 రాష్ట్ర విశాలవేదిక హైదరాబాద్ నుండి రిలే) 8-15 వాద్య బృందం 8-30 చిత్ర తరంగిణి పిల్మ్ సంగీతం 9-00 అంగ్లములో వార్తలు 9-25 విశాల సంగీతం 9-30 హైదరాబాద్ వలె 10-30 అంగ్లంలో వార్తలు 10-35 వాతావరణమూచన. జనగణమన ప్రసార సమాప్తి

ఇందిరాగాంధీ ఎన్నికపట్ల జపాన్ గృహిణుల సంఘం హర్షం

టోక్యో, జనవరి 28 (పి.టి.ఐ)

భారత ప్రధానిగా ఇందిరాగాంధీ ఎన్నికపట్ల హర్షం ప్రకటిస్తూ జపాన్ గృహిణుల సంఘం వార్షిక మహాసభ ఒక తీర్మానం ఆమోదించినది.

ఈ సంఘంలో 76 లక్షల మంది జపాన్ గృహిణులు సభ్యులుగా ఉన్నారు జపాన్ ప్రధాని సతీమణి విదేశాంగ మంత్రి భార్య కూడా ఈ సంఘంలో సభ్యులు.

ఈ తీర్మానం ప్రతిని టోక్యోలోని భారత రాయబారికి అందజేయడానికై ఒక ప్రత్యేక ప్రతినిధివర్గాన్ని పంపించారు.

భారత ప్రధానిగా ఒక మహిళ ఎన్నికకావడం ప్రపంచ మహిళలందరికీ గర్వకారణమని ఈ మహాసభ పేర్కొన్న శ్రీమతి ఇందిరాగాంధీకి పంపిన అభినందన సందేశంలో పేర్కొన్నారు.

మాస్కోతో చర్చలకు మితవాద కమ్యూనిస్టుల ప్రతినిధి వర్గం

కోయంబత్తూరు, జనవరి 28 పి. టి. ఐ భారత మితవాద కమ్యూనిస్టుపార్టీ తొమ్మిదిమంది ప్రతినిధివర్గం ఏప్రిల్ మొదటివారంలో మాస్కో వెళ్ళనున్నది అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంపై సోవియట్ కేంద్ర కమ్యూనిస్టుపార్టీతో చర్చలు జరపడానికై సోవియట్ పార్టీ పంపిన ఆహ్వానంపై తాము వెడుతున్నామని ఈ ప్రతినిధివర్గంలో సభ్యుడైన శ్రీ ఎస్. ఎ. కృష్ణన్ నిన్న ఇక్కడ విలేకరులతో చెప్పారు

ఈ ప్రతినిధివర్గంలో శ్రీయుతులు ఎస్. ఎ. డాంగే, రాజేశ్వరరావు, భూపేష్ గుప్త, జ్యోతిబసు, జ్యోతిర్మయ బసు, ఎ. అచ్యుతమీనన్, భజానీసేన్, అవతార్ సింగ్ మల్ హోత్రా, డాక్టర్ అహమద్ ఉంటారు.

తారాపూర్ అణుశక్తి ప్రాజెక్టు కార్మికుల సమ్మె కొనసాగింపు

బొంబాయి, జనవరి 26 యు.ఎన్.ఐ

సుమారు ఆరు వందల మంది నిన్న తారాపూర్ అణుశక్తి ప్రాజెక్టులో పనిచేయడం ప్రారంభించారు. వీరిలో చాలామంది మూవర్ పైబర్లు. ఈ ప్రాజెక్టు ఇక్కడికి 65 మైళ్ళ దూరంలో ఉంది. సమ్మెవల్ల ఈ ప్రాజెక్టు పని చాలా దెబ్బతిన్నది. యాజమాన్యం ఉత్తర్వులను పురస్కరించుకొని వీరు పనిలో ప్రవేశించినట్లు ఇక్కడికి అందిన వార్తలనుబట్టి తెలుస్తోంది.

పరిస్థితి ప్రశాంతంగా ఉందనీ దున్నుడుమటలేమీ జరుగకుండా పోలీసులు కాపలా కాస్తున్నారనీ ఈ వార్త తెలియజేసింది.

ఈ సమ్మెకు నాయకత్వం వహించిన బొంబాయి కార్మిక యూనియన్ అధ్యక్షుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ఒక పత్రికా ప్రకటనచేస్తూ 50 రోజులుగా కొనసాగుతున్న సమ్మె అయిదవదైందనీ ప్రశాంతంగా జరిగిపోతోందనీ అన్నారు. నిన్న పని ప్రారంభించడానికి యాజమాన్యం వారు చేసిన ప్రయత్నం పూర్తిగా విఫలమైందనికూడా ఆయన అన్నారు.

నిర్మాణదశలోనున్న ఈ ప్రాజెక్టులో 4వేలకుపైగా కార్మికులుపనిచేస్తున్నారు. వీరు బొంబాయి కార్మికయూనియన్‌ను గుర్తించాలని. తమ కోరికలను అంగీకరించాలని కోరుతూ గత డిసెంబర్ 9 వ తేదీనుండి సమ్మె ప్రారంభించారు.

జబల్‌పూర్‌లో రైల్వే ఓవర్‌బ్రిడ్జికి లాల్ బహాదుర్ పేరు

భోపాల్, జనవరి 28 (పి.టి.ఐ.)

జబల్‌పూర్ నగరంలో గోరఖ్‌పూర్, సెవియర్ ప్రాంతాలను కలుపుతూ, జబల్‌పూర్ ఇటార్సీ లైన్‌పై నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జికి స్వర్గీయ లాల్ బహాదుర్ శాస్త్రి పేరిట "లాల్ బహాదుర్ బ్రిడ్జి" అని నామకరణం చేశారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా నిన్న ఈ వంతెనకు ప్రారంభోత్సవం చేశారు.

నగరంలో నేడు

వగలు 8-30 నిమిషాలకు యూనివర్సిటి ఇంజనీరింగ్ కాలేజ్ ఆడిటోరియంలో ఉస్మానియా యూనివర్సిటి విద్యార్థుల యూనియన్ ప్రారంభోత్సవం జరుగుతుంది. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోపన్యాసం చేస్తారు.

* * * *

మహిళల కళాశాలలోని దర్బార్ హాల్ లో జరగనున్న "సైకాలజీ ఎగ్జిబిషన్" ఉదయం 10 గంటలకు వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి.ఎస్.రెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు.

సోషలిస్టు లక్ష్య సాధనకు అనువైన విద్యా ప్రణాళిక

న్యాయవేత్తలు, విద్యావేత్తలు రూపొందించాలని ప్రధాన న్యాయమూర్తి గజేంద్రగడ్కర్ సూచన

న్యూఢిల్లీ, జనవరి 28 (యు.ఎన్.ఐ)

విద్యాలోచన సమగ్రంగా, నిర్మాణాత్మకంగా జరిగితేనప్ప సెక్యులరిజం సామ్యవాదం అనే మాటలకు అర్థంలేదని భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. బి. గజేంద్రగడ్కర్ అన్నారు.

దేశంలో విద్యా ప్రణాళికలోని న్యాయశాస్త్రాంశం సంబంధమైన అంశాలపై తిరిగి చర్చాగోష్ఠిని ప్రారంభిస్తోన్న ప్రధాన న్యాయమూర్తి విద్యా ప్రణాళికలు దేశంలో సోషలిజాన్ని సాధించడానికి తోడ్పడేట్టుగా ఉండాలని అన్నారు.

ఆధునిక భారత దేశానికి అనుగుణమైన విద్యాప్రణాళికను రూపొందించడంలో న్యాయ వేత్తలు, విద్యావేత్తలు తోడ్పడాలని ఆయన అన్నారు.

విద్యాసంస్థలకు సంపూర్ణ స్వేచ్ఛ ఉండాలని ఆయన అభిప్రాయ పడ్డారు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలు, విద్యావిషయాలతో సంబంధంలేని ఇతర కార్యనిర్వాహక సంస్థలు వాటి వ్యవహారాలలో జోక్యంచేసుకోరాదనిఆయన అన్నారు.

ఉన్నత విద్యను ప్రతిభావంతులైన వారికే పరిమితం చేయాలని, ఉన్నత విద్యకు ఎన్నికకాని వారికి ఇతరకోర్సులు కల్పించాలని గజేంద్ర గడ్కర్ సూచించారు.

దేశమంతటా ఒకే విద్యా విధానం ఉండడం వాంఛనీయం కాదని, కాని ప్రయోగాలుచేయడంఅవసరమని ఆయన అన్నారు.

ప్రతిపక్షపార్టీలకు నంబూద్రిపాద్ విజ్ఞప్తి

కలకత్తా, జనవరి 23 (యు.ఎన్.ఐ

కేంద్రప్రభుత్వానికి సంయుక్తంగా ఒక కోర్కెలపత్రం సమర్పించుటకై మితవాదపక్ష కమ్యూనిస్టుపార్టి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. డాంగేతో సహా అన్ని ప్రతిపక్షాల నాయకులను అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాల్ ఆహ్వానించారు.

తమ కోర్కెలను శ్రీ నంబూద్రిపాల్ ఈవిధంగా వివరించారు:

1. అత్యావసర పరిస్థితి ఉపసంహరణతోపాటు పౌరహక్కులను పూర్తిగా ప్రసారించడం, 2. ఆహారం, భూపంపకాల విషయంలో ప్రభుత్వ విధానాలను తీవ్రంగా సవరించడం, జాతీయ అంతర్జాతీయ, ఆర్థిక రాజకీయ విధానాలలో కూడా మార్పులుచేయడం.

కేంద్ర అతివాద కమ్యూనిస్టుపార్టీ అధికార పత్రిక "పీపుల్స్ డెమోక్రసీ" ఈవారం పత్రికలో ఒకవ్యాసంరాస్తూ, శ్రీ నంబూద్రిపాద్ శ్రీమతి ఇందిరాగాంధీ అభ్యుదయవాది అనేప్రతిష్టను ఆమెనిలబెట్టుకొనగలరో, లేరో ఇప్పుడే నెప్పజాలమని అన్నారు.

శ్రీమతి ఇందిరను సమర్థిస్తూ శ్రీ డాంగే చేసిన ప్రకటనను ఆయన విమర్శిస్తూ శ్రీ డాంగే, ఆయన సహచరులు శ్రీమతి ఇందిరను పొగడడమాపి, ఆమె ప్రధాని అయినతరువాత చేసే పనులనుబట్టి ఆమె గొప్పతనం నిర్ణయించడం జరుగుతుందేకాని, గతంలో ఆమెచేసిన ప్రసంగాలను ప్రకటనలను బట్టికాదని ఆమెకు తెలుపుతారని శ్రీ నంబూద్రిపాద్ అభిప్రాయం ప్రకటించారు

అంచనాల సంఘం భద్రాచలం సందర్శన

(ఆంధ్రభూమి విలేకరి)

భద్రాచలం, జనవరి 28

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం పర్యటనలోనున్న అంచనాలసంఘం ఆదివారం భద్రాచలానికి వచ్చింది. యీ కమిటి శ్రీ లక్ష్మీకాంతరావు (ఉపాధ్యక్షుడు) అధ్యక్షతన పర్యటనచేస్తూ ప్రణాళికల క్రింద జరుగుతూయున్న అభివృద్ధి కార్యక్రమాలు తనిఖీచేస్తూయున్నది.

భద్రాచలంలో శ్రీరామదర్శనం తరువాత యిచ్చటకు 14 మైళ్ళలో అడవులలోయున్న మూలాయిగూడెం అనే గ్రామాన్నిదర్శించి. అచ్చట జరుగుతూయున్న అభివృద్ధి కార్యక్రమం తనిఖీచేసారు.

సినలైన అమూల్య ఆభరణాల వేలం అమ్మకం

రేపు, ఆదివారం, 30-1-66 తేదీన ఉదయం 10 గంటలకు

పెర్సిస్ హోటల్, సికింద్రాబాద్‌లో

మెసర్స్ వాచా అండ్ కో. సొలిసిటర్స్,

వారి ఉత్తర్వులు ప్రకారం సుప్రీంకోర్టు అడ్వొకేటు శ్రీ ఎమ్ శంకరరావు పర్యవేక్షణక్రింద సినలైన వజ్రాలు, వైడూర్యాలు, ముత్యాలు, పచ్చలు, పెక్లెస్ సెట్, గాజులు (బేసిక్ సెట్స్), ఉంగరాలు, ముక్కుపుడకలు, బొట్టుకాటలు మొదలైన ఆభరణాలు రేపు ఉదయం 10 గంటలకు పెర్సిస్ హోటలులో వేలం వేయబడును.

వీటిని ఈ రోజున 12-6 గంటల మధ్య వచ్చి చూసుకోవచ్చును.

(ఆభరణాలలో అన్ని బంగారం కంట్రోలు నిబంధనల ప్రకారం రావు)

ఎమ్. మోరి అండ్ కో

గవర్నమెంట్ ఆక్షనీర్స్

(KPC)



కొత్త టైరా టివియస్ రబ్రెడా?

ఏమో యజమానికే తెలియాలి!

మీకంటి విరకడగాక కాదు యజమాన్ని ప్రైవేట రిబ్రెడ్ చేయించుకొని బాగుచ్చి పూర్తి ప్రయోజనం పొందగోరుతారు. అంటే, రిబ్రెడ్ అని స్పష్టంగా గుర్తించే ప్రైవేట బాడీ మీకు ఇవ్వబడుతుంది. టివియస్ రిబ్రెడ్ ప్రైవేట కొత్తదిగా కనిపిస్తుంది; అది రిబ్రెడ్‌లని మీకు మాత్రమే తెలుసు.

టివియస్ ఇండియాలో రిబ్రెడ్ చేసే సంస్థల్లో కల్లా పెద్దది.

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (టివియస్ సంస్థ)

మదురై - కోయంబత్తూరు - భువనేశ్వర్ - సికింద్రాబాద్ - పశ్చిమబంగాల - తిరువళ్ళూరు

TVS

మా కృతజ్ఞతా ప్రణామములు

దేశమంతటాగల మా 6,00,000 ఖాతాదారులకు

అరవై యేళ్ళ సేవ - ప్రజాసేవ
దేశసేవ - ఇవే మా కృషి ఫలితాలు

మనదేశ కెనరా బ్యాంక్ అన్ని వర్గములవారికి ప్రపంచ వ్యాప్తంగా మీకు బ్యాంకింగ్ సేవ చేయడానికి తగిన స్థితిలో వున్నది.

- ప్రపంచమంతటా వంపన్నినట్లు విలేఖకులున్నారు
- దిగుమతి/ఎగుమతి వ్యాపారాలకు సలహా వంపబడున్నది
- త్వరగానూ, నిర్దుష్టంగానూ అంతర్జాతీయ ఉత్తర ప్రత్యుత్తరాల్ని జరుపగలిగే "టెలెక్" సర్వీస్ వున్నది
- విస్తృతమైన సేవా సౌకర్యాలున్నవి
- అందరి అర్థనలకు సరిపోయే పొదుపు పద్ధతి వున్నది
- ఇండియా అంతటా 235 బ్రాంచీలకు పైగా వున్నవి

60 ఏళ్ల సేవ
వజ్రోత్సవ సంవత్సరం
1966

కెనరా బ్యాంకునుగూర్చి మీకెంత యెక్కువ తెలిస్తే
కెనరా బ్యాంకును మీరంత యెక్కువగా ఉపయోగించుకొంటారు

కదలండి ముందుకు - కదలండి

కెనరా బ్యాంక్ లిమిటెడ్

(స్థాపితం : 1906)
రిజిస్టర్డ్ ఆఫీసు : మంగళూరు
అడ్మినిస్ట్రేషన్ ఆఫీసు : బెంగుళూరు

CB-135-TE

హైదరాబాద్-ఎ

(ఉర్దూ) (హైదరాబాద్ నుండి రిలే) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రస్తుతాంశం 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు. 7-15 దీక్ష 7-25 ముఖ్య ప్రకటనలు. విశాల సంగీతం 7-30 సమస్యాపూరణం (విజయవాడ నుండి రిలే) 7-45 రాష్ట్ర విశాలవేదిక 7-55 విశాల సంగీతం 8-15 ఈమాసపుపాటలు 8-30 వార్తలు 8-30 హైదరాబాద్ వలె 8-55 పరిచయపత్రం 9-00 అంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 హైదరాబాద్ వలె 10-00 ప్రసంగం (ఉర్దూ) 10-10 గాంధీజీపై రూపకం (ఉర్దూ) 10-35 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

కడప

265.5 మీ 1130 కిలోహెర్జ్

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోహెర్జ్)

సా 5-30 నుండి సా 9-30 వరకు

39.42 మీ (7555 కిలోహెర్జ్)

(హైదరాబాదు మాత్రమే)

ఉ 6-30 హైదరాబాదు ఎ వలె 7.45 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోహెర్జ్)

8-00 హైదరాబాదు ఎ వలె 8-30 డి,కె,వట్టమాళ్ళ 9-00 ప్రసార సమాప్తి

42.02 మీ (7140 కిలోహెర్జ్)

(హైదరాబాదు మాత్రమే)

మ 11-45 గానసుధ 12-05 ప్రసార సమాప్తి.

12-30 హైదరాబాదు ఎ వలె 2-01 గానసుధ 2-30 హైదరాబాద్ ఎ వలె 4-00 ప్రసార సమాప్తి

60.12 మీ (4990 కిలోహెర్జ్)

సా 6-30 హైదరాబాదు ఎ వలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వలె 8-30 చిత్రసీమ 8-45 హైదరాబాద్ ఎ వలె 9-30 అఖిలభారత రూపక కార్యక్రమము 10-00 కోటి పల్లి ప్రభాకరావు, వయొలిన్ 10-30 హైదరాబాద్ ఎ వలె 10-35 వాతావరణ మాచన, జనగణమన, ప్రసార సమాప్తి

విజయవాడ

357.1 మీ 840 కిలోహెర్జ్

ఉ 6-30 వందేమాతరం, భక్తి గీతం ప్రసార విశేషాలు 6-40 అంగములో వార్తలు 6-45 భక్తరంజని విజయవాడ నుండి రిలే 7-45 సుప్రభాత సంగీత 8-00 అంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 తెలుగులో వార్తలు 7-15 పాటలు 7-30 అమరవాణి (హైదరాబాద్ నుండి రిలే) 7-15 సుప్రభాత సంగీత 8-00 అంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 తెలుగులో 8-15 (ప్రసారమాపి.

మ 12-30 నల్లపల్లి కృష్ణమూర్తి 1-00 రంగనల్లి (హైదరాబాద్ నుండి రిలే) 1-30 అంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సా 3-00 (హైదరాబాద్ వలె) 4-00 ప్రసార సమాప్తి.

సా 6-30 స్థానిక ప్రకటనలు 6-35 బాపూజీ కర్యోదయ లక్ష్యాలు వినవచ్చు

6-00 అంగ్లములో వార్తలు 6-05 వాద్యబృందం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రస్తుతాంశం (హైదరాబాద్ నుండి రిలే) 6-30 వ్యావసాయిక పిపయాలు (హైదరాబాద్ నుండి రిలే) 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష (హైదరాబాద్ నుండి రిలే) 7-25 ముఖ్య ప్రకటనలు 7-30 ఇరవయివోదిని 7-45 రాష్ట్ర విశాలవేదిక హైదరాబాద్ నుండి రిలే) 8-15 వాద్య బృందం 8-30 చిత్ర తరంగిణి పిల్మ్ సంగీతం 9-00 అంగ్లములో వార్తలు 9-25 విశాల సంగీతం 9-30 హైదరాబాద్ వలె 10-30 అంగ్లంలో వార్తలు 10-35 వాతావరణమూచన. జనగణమన ప్రసార సమాప్తి

ఇన్‌ఫెన్‌టోన్ నైట్

సుప్రసిద్ధ కవాలీ గాయకురాలు, సితార వకీలాబానూ భూపాలీ

ఇన్‌ఫెన్‌టోన్ కాలాకార్యక్రమ ఒక ఉచిత ప్రదర్శనను

1966 ఫిబ్రవరి 12న, రాత్రి 9-30 గంటలకు సమర్పిస్తారు

ఉచిత పాసుల స్కీము

ఇన్‌ఫెన్‌టోన్‌ను కొనేవారికి దిగువ విధంగా ఉచిత పాసులు లభిస్తాయి.

10 సీసాలను కొన్నవారికి "ఎ" తరగతి పాసు
9 " " "బి" "
8 " " "సి" "
2 " " "డి" "
1 " " "ఇ" "

పాసు రిజర్వేషనుతో పాటు పాసులు ఎగ్జిబిషన్‌లో ఇన్‌ఫెన్‌టోన్ స్టాలువద్ద గల్ఫ్ సాలి టిక్కెట్ బుక్ ఎగ్జిబిషన్ సమయాలలోను; వారు 10-30 1-00 గంటల మధ్య బషీర్‌బాగ్ — సికింద్రాబాద్; బ్యాబిలీ — సికింద్రాబాద్; బ్యాబిలీ — హైదరాబాద్; లిబర్టీ — హైదరాబాద్; లిబర్టీ — ఆబిడ్ రోడ్, హైదరాబాద్; కోఠి — కాచిగూడ, హైదరాబాద్; గ్రాండ్ హోటల్ — ఆబిడ్ రోడ్, హైదరాబాద్ లలో దొరుకును.

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, M.E.E. Editor: Gora Sastry.